క్లుప్తంగా

## పోలిశెట్టిగూడెంలో విగ్రహావిష్కరణ



ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి

ఖమ్మంరూరల్: మండలంలోని పోలిశెట్టిగూడెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా విగ్రహాలను ఊరేగించగా.. ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల అధిక సంఖ్యలో రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## ప్రతిష్ఠా మహోత్సవాలు



పూజలో పాల్గొన్న ఎంపీపీ, సొసైటీ చైర్మన్ తదితరులు

తిరుమలాయపాలెం: మండలంలోని అజ్మీర తండా హనుమాన్ జంక్షన్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, ఒంటివాహన దీప స్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి దేవత విగ్రహమూర్తులను ప్రతిష్ఠించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని మొక్కుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్ష్యల నేపథ్యాన దాడి

కూసుమంచి: మండలంలోని చిన్నపోచారంలో ఇరువర్గాల నడుమ పాత కక్ష్యల నేపథ్యాన ఘర్షణ జరగగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన నిమ్మలి లింగయ్య, ఆయన సోదరుడు ఉప్పయ్యతో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నడుమ మధ్య పాత కక్ష్యలు ఉన్నాయి. వీరి బంధువు బుధవారం మృతి చెందగా అంత్యక్రియల వద్ద కలుసుకున్నారు. పాతకక్ష్యల నేపథ్యాన సదరు వ్యక్తి, ఆయన కుమారుడు కలిసి లింగయ్య, ఉప్పయ్యపై కత్తితో దాడి చేయగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు పోలీసులు చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## 'రాజ్యాంగంపైనే దాడి చేస్తున్న ప్రధాని'

ఖమ్మంమయూరిసెంటర్: ఈనెల 21న రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగం రాజ్యాంగంపైన దాడి చేసినట్లుగా ఉందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జనరల్ సెక్రటరీ ప్రదీప్‌సింగ్ ఠాకూర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఎన్నికల మోడల్ ఆఫ్ కండక్ట్ కాకుండా సెక్యులరిజంపైనే దాడిగా అభివర్ణించారు. దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | ది ఫ్యామిలీ స్టార్ |
| వినోద | టిల్లు 2 |
| సాయిరాం | గాడ్జిల్లా కాంగ్ |
| ఆదిత్య | గీతాంజలి మళ్లీ వచ్చింది |
| శ్రీనివాస | మంజుమ్మల్ బాయ్స్ |

- ఖమ్మంగాంధీచౌక్

## ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 30 | బచ్చలికూర | 5 |
| వంకాయ | 20 | | 20 |
| బెండకాయ | 20 | పాలకూర | 2 |
| పచ్చిమిర్చి | 54 | | 10 |
| కాకర | 40 | చుక్కకూర | 2 |
| బీర | 46 | | 10 |
| దొండ | 30 | తోటకూర | 2 |
| పొట్లకాయ | 40 | | 10 |
| చిక్కుడు | 86 | గోంగూర | 2 |
| గోరుచిక్కుడు | 30 | | 10 |
| క్యాబేజీ | 26 | మెంతికూర | 3 |
| క్యాలీఫ్లవర్ | 25 | | 20 |
| ఆలుగడ్డ | 34 | కొత్తిమీర | 1 |
| చామగడ్డ | 46 | | 30 |
| క్యారెట్ | 38 | పుదీన | 1 |
| క్యాప్సికం | 60 | | 20 |

-ఖమ్మం వ్యవసాయం

# ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ..

**ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు**

**రఘునాథపాలెం కస్తూర్బాలో..**

రఘునాథపాలెం: ఇంటర్ ఫలితాల్లో రఘునాథపాలెం కస్తూర్బా విద్యార్థులు సత్తా చాటారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జె.అను 470గాను 464 మార్కులు, బైపీసీలో కె.సాహిత 440 మార్కులకు 427 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.అఖిలాండేశ్వరి 1000 మార్కులకు గాను 964 మార్కులు, బైపీసీలో పి.రమ్యశ్రీ 1000 మార్కులకు గాను 900 మార్కులు సాధించారు. వీరిని సెక్టోరియల్ అధికారి బాలక్రిష్ణ, ప్రత్యేక అధికారి లత అభినందించారు.



బి.అఖిలాండేశ్వరి (సెకండ్ ఎంపీసీ)



పి. రమ్యశ్రీ (సెకండ్ బైపీసీ)

**గిరిజన సంక్షేమ గురుకుల కాలేజీలో..**



కె.యుగంధర్ (సెకండ్ ఎంపీసీ)



జె.ఆకాష్ (సెకండ్ బైపీసీ)

రఘునాథపాలెంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో కె.యుగంధర్ 975 మార్కులు, బైపీసీలో కె.ఆకాష్ 980 మార్కులు సాధించారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో బానుకుమార్ 465 మార్కులు, బైపీసీలో డి.దామోదర్ 409 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.బాలస్వామి తెలిపారు.

**మైనార్టీ గురుకులంలో..**

రఘునాథపాలెంలోని తెలంగాణ మైనారిటీ గురకుల బాలికల కళాశాల–1లో సెకండ్ ఇయర్ బైపీసీలో ఎం.నిషిత 982, షేక్.రేష్మా 967, ఎంపీసీలో షేక్ ఫహిమ ఫిరదోస్ 965, షేక్ మనీషాబేగం 953 మార్కులు సాధించారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఎం.కల్పన 464, షేక్ జాస్మిన్ 460, బైపీసీలో ఎస్.శరణ్య 431, షేక్.సోఫియా 429 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ అబిదాసల్మా తెలిపారు. విద్యార్థినులను మైనారిటీ గురుకుల సెక్రటరీ ఆయేషా మస్రత్‌తనం, డీఐఓ మోహమ్మద్ ఖాసిం, డీఎండబ్ల్యూఓ మహమూది, అరుణకుమారి తదితరులు అభినందించారు.

**తిరుమలాయపాలెం కేజీబీవీలో..**

తిరుమలాయపాలెం: ఇంటర్ ఫలితాల్లో తిరుమలాయపాలెం కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి.రస్మితా 958 మార్కులు సాధించగా బైపీసీలో అనూష 912 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్.వెన్నెల 423 మార్కులు సాధించగా బైపీసీలో బి.త్రిష 374 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను ఎస్‌ఓ రమాకుమారి, అధ్యాపకులు అభినందించారు.



రస్మితా (సెకండ్ ఎంపీసీ)



అనూష (సెకండ్ బైపీసీ)

**పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో..**

మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 81 మంది విద్యార్థులకు గాను 9 మంది, ద్వితీయ సంవత్సరంలో 66 మంది విద్యార్థులకు 30 మంది మాత్రమే పాస్ అయ్యారు. ఒకేషనల్‌లో 72 మందికి గాను 50 విద్యార్థులు పాస్ అయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో రేణుశ్రీ 935 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కార్తిక్ 435 మార్కులు సాధించాడు. ఒకేషనల్ ఏసీపీ ద్వితీయ సంవత్సరంలో ప్రదీప్ 948 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో అంజి 480 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం 935 మార్కులే టాప్‌గా నిలిచాయి.

**నేలకొండపల్లి గురుకులంలో..**

నేలకొండపల్లి: ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జి.రూపశ్రీ 466 మార్కులు, ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో బి.మమత 967 మార్కులు సాధించగా.. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రమీలా అభినందనలు తెలిపారు. అలాగే నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ 53 శాతం, సెకండ్ ఇయర్ 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శాస్త్రి తెలిపారు.



మమత (సెకండ్ ఇయర్ ఎంపీసీ)

**ఖమ్మంరూరల్ కేజీబీవీలో..**

ఖమ్మంరూరల్: ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్‌కె. మున్నీ 982 మార్కులు సాధించగా.. టీఎస్‌డబ్ల్యూఎస్ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం బైపీసీ ఎస్.లావణ్య 423 మార్కులు సాధించింది. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో అభినయశ్రీ 964 మార్కులు సాధించింది.

**కూసుమంచి కస్తూర్బాలో..**

కూసుమంచి: మొదటి సంవత్సరం సీఈసీలో వి.నాగేశ్వరి 500 మార్కులకు గాను 433 మార్కులు, ఎంపీహెచ్‌వీ సీహెచ్.విజయ్‌కుమార్ 483 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీలో టి.అనూష 1000 మార్కులకు 878 మార్కులు, ఎంపీహెచ్‌వీలో డి.రాజేశ్వరి 943 మార్కులు సాధించింది.

**కామేపల్లిలో నామమాత్రపు ఉత్తీర్ణత..**

కామేపల్లి: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నామమాత్రపు ఉత్తీర్ణత సాధించారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 22 మంది విద్యార్థులకు 13 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫస్ట్ ఇయర్‌లో 44 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించగా, సెంకడ్ ఇయర్‌లో 41 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేకాధికారి స్వాతి తెలిపారు. కాగా, ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదివిన రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వేగినాటి ప్రణీత ఎంపీసీలో 466 మార్కులు సాధించి సత్తా చాటింది.



వేగినాటి ప్రణీత

**ఖమ్మం మహిళా కళాశాలలో..**

ఖమ్మంవైరారోడ్: నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో మల్లెల శ్రీవల్లి 418 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచింది.



శ్రీవల్లి

# రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించాలి

కామేపల్లి: యువత క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. బుధవారం బర్లగూడెం గ్రామానికి చెందిన ఎక్స్‌లెంట్ యూత్ ఆధ్వర్యాన ఆర్‌ఆర్‌ఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. తొలుత కెప్టెన్‌బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని జింకలతండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు జర్పుల ఈర్యా–సరోజని దంపతుల కుమారై వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, ఆరెం రవి, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మలపాటి సత్యనారాయణ, దేవండ్ల రామకృష్ణ, మాలోత్ సరిరాంనాయక్, మున్నానాయక్, ప్రేమ్‌కుమార్, కల్యాణ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గోవింద్రాల మాజీ సర్పంచ్ మృతికి సంతాపం..**

కామేపల్లి: మండలంలోని గోవింద్రాల మాజీ సర్పంచ్ బానోత్ లాలునాయక్ (85) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లాలునాయక్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# పండితాపురంపై ప్రత్యేక నిఘా

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామంపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పండితాపురం గ్రామంలోని ఇరువర్గాలకు చెందిన పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలకు పలువురు నిత్యం పాల్పడుతున్నారని, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. ఇరువర్గాల దాడులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యం



ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ అన్నారు. బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం 37వ డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర నిధుల ద్వారా జిల్లా అభివృద్ధికి పాటుపడే వినోద్‌రావుకు ఒకసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మారుతి, శేష ఫణికుమార్‌శర్మ, పసుమర్తి సంతోష్, ధర్మేందర్ ఆకుల మురళి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ ఆధ్వర్యాన నగరంలోని 57వ డివిజన్ రమణగుట్ట, వికలాంగుల కాలనీలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రం, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ యుగంధర్ నాయుడు, కమర్లపుడి ఉపేందర్, విజయ్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థికి ఎస్‌ఎఫ్‌ఎస్ అభినందన

నేలకొండపల్లి: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)లో అత్యుత్తమ ప్రతిభ చూపిన మండలంలోని కొత్తకొత్తూరు సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్(ఎస్‌ఎఫ్‌ఎస్) పూర్వ విద్యార్థి రావూరి అలేఖ్యకు యాజమాన్యం అభినందనలు తెలిపింది. ఈమేరకు బుధవారం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మిల్కీ జోసెఫ్ మాట్లాడుతూ.. అలేఖ్య ప్రాథమిక విద్య తమ స్కూల్‌లో చదవడం గర్వకారణమని, ప్రతీ విద్యార్థి అలేఖ్యను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మలపై దాడికి కుట్ర హేయమైన చర్య

కామేపల్లి: గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై దాడి చేసేందుకు కుట్ర పన్నిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు బోడేపూడి విఠల్‌రావు అన్నారు. బుధవారం గోవింద్రాల గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజకీయాల్లో భౌతిక దాడులు సరికావని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## చిన్నారుల ప్రతిభ



ప్రతిభ చాటిన చిన్నారులు

ఖమ్మంగాంధీచౌక్: నగరానికి చెందిన రుద్ర నాట్యాలయం చిన్నారుల భరతనాట్య బృందం ప్రతిభ కనబర్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలం శ్రీవారాహి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఖమ్మం చిన్నారులు భరతనాట్యంలో ప్రతిభ కనబర్చగానిర్వాహకులు జ్ఞాపికలు అందించారు. హంశిక, కార్తీక, కృతిక, ఆరాధ్య, శ్రీవర్షిక, శ్రియాన్ష్, మాన్విత, సహస్రలతో నాట్య గురువు ఫణీల్ ప్రశంస పొందిన వారిలో ఉన్నారు.

## మద్యం మత్తులో ఘర్షణ

ఖమ్మంరూరల్: మండలంలోని ముత్తగూడెంకు చెందిన కొంపెల్లి నరేష్, కూరపాటి గణేష్ మద్యం మత్తులో పరస్పరం దాడి చేసుకోగా గాయాలయ్యాయి. స్నేహితులైన నరేష్, గణేష్ మంగళవారం అర్ధరాత్రి వరకు మద్యం సేవించారు. అనంతరం ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా పరస్పరం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు.

## 30న దుకాణాల వేలం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని వైరారోడ్ లకారం చెరువు శ్రీ పవనసుత జలాంజనేయ స్వామి, శ్రీసీతారామాంజనేయ స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు టెండర్‌తో పాటు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ నిర్వహణలో ఉన్న పూజా సామగ్రి విక్రయశాల, కొబ్బరి చిప్పలు, పూలు, పండ్ల దుకాణాలకు రెండేళ్ల కాలపరిమితితో ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఈఓ చెప్పారు.

# ఇంటర్ ఫలితాల్లో 'ప్రైవేట్' హవా..

**నారాయణ విజయకేతనం..**



విజయచిహ్నం చూపిస్తున్న నారాయణ యాజమాన్యం, సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మంలో నారాయణ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కోర్ డీన్ వెంకటరెడ్డి, డీన్ పాటి మాధవరావు తెలిపారు. ఈసందర్భంగా బుధవారం వారు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీలో లాల అనిరుధ్‌తేజ లాల్ 467, కాకాష్, సాయి చందన, యశస్వీ కార్తీక్ కొప్పుల, కె.కుందన, దొంగిరి ఉన్నతి, శ్రావణ్, శ్రీసాయి 466మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో సీహెచ్.సాయి కుస్మిత 988మార్కులు, నాళ్లగంటి సంజన 986, భవ్యశ్రీ 985, శ్రీరామ్ 984, రిషిత 983, సాయి కార్తీక్ 981మార్కులు సాధించారని తెలిపారు.

**ఆర్‌జేసీ ప్రతిభ..**



విద్యార్థినిని అభినందిస్తున్న కృష్ణ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చారని ఆర్‌జేసీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో యు.హరిక 983మార్కులు, సీహెచ్.కార్తికేయ 980, ఏ.యువరాజ్ 964 మార్కులు, బైపీసీలో ఎం.హసిని 970, వి.ఇందుషా 959, డి.శ్రీ చరిత 956, మొదటి సంవత్సరం సీఈసీలో పి.కార్తీక్ 468 మార్కులు, ఎంపీసీలో ఎస్.భువనేశ్ బాబు 453, బైపీసీలో కె.రాకేష్ 413 మార్కులు సాధించారన్నారు. వీరిని చైర్మన్‌తో పాటు ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్‌చార్జి టి.ఉపేందర్ అభినందించారు.

**ఎస్‌ఆర్ ప్రభంజనం ..**



ప్రతిభ చాటిన విద్యార్థులతో ఎస్‌ఆర్ యాజమాన్యం

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా బుధవారం విద్యార్థులను అభినందించాక మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు ఇందూరి రశ్మిత 468 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని చెప్పారు. అలాగే, జూనియర్ బైపీసీలో మేరి తేజస్విని, సాయి వర్షిత 437 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శీలం నందితారెడ్డి 993, బైపీసీలో ఏ.తేజస్విని 990 మార్కులు స్టేట్ ర్యాంకర్లుగా నిలిచారన్నారు. అలాగే, జూనియర్ ఎంపీసీలో 12 మంది 467 మార్కులు, 30 మంది 466 మార్కులు, 150మందికి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్ రెడ్డి, సీఈఓ ఎం.సురేందర్‌రెడ్డి, సీజెడ్‌ఐ సదస్‌రావు, ఖమ్మం జోనల్ ఇన్‌చార్జ్ విజయ భాస్కర్‌రెడ్డి, డీన్ శీలం శ్రీనివాస్‌రెడ్డి, అకాడమిక్ డీన్ ఓ.మధుబాబు, ప్రిన్సిపాళ్లు అశోక్ కొయ్యల, సిరికొండ శ్రీనివాస్, జెర్రి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

ఖమ్మంవన్‌టౌన్/నేలకొండపల్లి: ఖమ్మం జిల్లా వాసులకే కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో డీసీసీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్‌కు, నేలకొండపల్లిలో పువ్వాళ్లతో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఖమ్మం పార్లమెంట్ సీటుపై ఇంకా స్పష్టత రాకపోవడం, టికెట్ రేసులో ఇతర జిల్లాలకు చెందిన వారి పేరు వినపడుతున్న నేపథ్యాన కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తూ.. అధిష్టానం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. పార్టీని పటిష్టపరిచేందుకు ఏళ్ల తరబడి కృషి చేసిన వారికి పార్లమెంట్ టికెట్ ఇచ్చేలా చూడాలని వినతిలో పేర్కొన్నారు. కాగా, నేలకొండపల్లిలో కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో రాయల నాగేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొనగా.. నాయకులు ఎండీ.జావీద్, పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, మలీదు వెంకటేశ్వర్లు, కట్టెకోల సుధాకర్, బచ్చలకూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి: పువ్వాళ్ల, రాయలకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

# టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వెంకటేశ్వర్లు, తదితరులు

ఖమ్మంసహకారనగర్: 2010కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చి పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం జిల్లా పీఆర్‌టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్‌ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరికపాడు హెచ్‌ఎం డి.సత్యనారాయణ, వైరా మండల అధ్యక్ష, కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, గోవర్ధన్‌రెడ్డి, దయాకర్, ఐజాక్, యాకూబ్ రమేష్, రమణారావు సతీష్, వెంకన్న, శ్రీనివాసరావు, కందుల వెంకట్ నర్సయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నేలకొండపల్లిలో సొసైటీ ఆధ్వర్యాన చలివేంద్రంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయటమే సొసైటీ లక్ష్యమని, రానున్న కాలంలో మారుమూల గ్రామాల్లోనూ సొసైటీ సేవలు విస్తృతపరిచేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, గెల్లా జగన్‌మోహన్‌రావు, రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు సరికాదు..

కామేపల్లి: సీపీఐపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఆ పార్టీ జిల్లా నాయకుడు పుచ్చకాయల కృష్ణయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడిపై సీపీఐకి చెందిన వారే హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎవరిపై దాడులు చేయలేదని, పార్టీ ఎటువంటి దాడులను ప్రోత్సహించదన్నారు. సీపీఐను బద్నాం చేసేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అటువంటి వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటకృష్ణ, వెంకటస్వామి, వంకాయలపాటి ప్రసాద్, వీరనారాయణ, ఎర్రబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.